క్లుప్తంగా

నేడు ఖోఖో ఎంపిక పోటీలు

నిర్మల్‌రూరల్: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్ ఉన్నత పాఠశాలలో గురువారం అండర్–17 బాలుర, బాలికల ఖోఖో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో రవీందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలను తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరాలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కుమ్మరి భోజన్నను 94414 60632 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

లోకేశ్వరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు లోకేశ్వరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సోలమాన్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు తీసుకున్న వారితో నాయకులు

ముథోల్: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం 28 మంది లబ్ధిదారులకు ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అతికొద్దీన్, జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, పోశెట్టి, సర్పంచ్‌లు మురళి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

లోకేశ్వరం: గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో 106 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక తనిఖీల్లో ఇకముందు తప్పులు జరుగుకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో జగన్నాథ్, ఈసీ అనిల్, టీఏలు మంజుల, శారద, రవీందర్, హరిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కుంటాల: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశవర్కర్లు.. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. నెలకు రూ.18వేలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ఆశవర్కర్ల సంఘం మండల కన్వీనర్ ఇంద్రమాల, సభ్యులు దేవకి, శ్రీలత, మమత, శకుంతల, లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

రాంజీగోండుకు నివాళి



నివాళులర్పిస్తున్న గిరిజన నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వెయ్యిఉరుల మర్రి వద్ద రాంజీగోండు స్తూపానికి పలువురు నివాళులర్పించారు. రాంజీగోండు చిత్రంతో ప్రత్యేక స్టాంపు విడుదల చేయడం గర్వకారణమని సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్ పేర్కొన్నారు.

విద్యావలంటీర్‌కు చేయూత



చెక్కు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ సందీప్

కుంటాల: చదువుతోనే సమాజంలో అభివృద్ధి జరుగుతుందని లోకేశ్వరం మండలం బిలోలి గ్రామానికి చెందిన మంగాయి ఫౌండేషన్ చైర్మన్ మంగాయి సందీప్ అన్నారు. మండలంలోని ఓలా ప్రాథమిక పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న విద్యావలంటీర్ రాజేశ్వర్‌కు బుధవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల చెక్కును అందించారు. సర్పంచ్ కనీస్ ఫాతిమా, ఎంఈఓ ముత్యం, ఎంపీటీసీ కట్ట రవి, హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ సమీ, సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ వాహెద్ ఖాన్, స్వదేశీ పరికిపండ్ల పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

నర్సాపూర్(జి): సోయా పంటకు కాండపు ఈగ సోకుతుందని.. రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో రమ్య అన్నారు. బుధవారం మండలంలోని నందన్ గ్రామ శివారులో సోయా పంటలను పరిశీలించి మాట్లాడారు. కాండపు ఈగ సోకిన చేను పసుపు రంగులోకి మారి పూత రాలుతుందన్నారు. దీని నివారణకు ఎకరాకు క్లోరాంత్ర నిలిప్రోల్ (కోరాజెన్) 60 మిల్లీ లీటర్లు లేదా క్లోరిపైరిపాస్ 3.5 మి.లీ లీటర్ నీటికి లేదా లామ్డా సైహాలోత్రిన్ 2 మి.లీ లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

అధ్వానంగా ముధోల్ బస్టాండ్

- చిన్నపాటి వర్షాలకే బురదమయంగా ప్రాంగణం
- రాకపోకలకు ప్రయాణికుల ఇబ్బందులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- మరమ్మతులు చేయించాలని వేడుకోలు



బురదమయంగా బస్టాండ్ ప్రాంగణం



బురదలోంచి నడిచి బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

ముధోల్: ముధోల్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యలు రాజ్యమేలుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే గుంతలు ఏర్పడి ఆవరణ అంతా అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయంగా మారుతోంది. దీంతో నిత్యం వివిధ ప్రాంతాలకు వెళ్లి వచ్చే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు పట్టించుకొని సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు..

ముధోల్ బస్టాండ్ నుంచే నిత్యం ఎక్కువ మంది భైంసా నుంచి నిజామాబాద్, హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్రలోని ఉమ్రి, ధర్మాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు 32 ఏళ్ల కిందట నిర్మించడంతో ఈ బస్టాండ్ చిన్నదిగా మారింది. మరోవైపు సరిపడ కుర్చీల్లేవ్. దీంతో ఎక్కువ మంది వస్తే కనీసం నిల్చొనేందుకు స్థలం దొరకదు. అరకొర సౌకర్యాలు ఉండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రమైతే విద్యార్థుల సంఖ్య పెరగడంతో రద్దీ అధికంగా ఉంటుంది. ఈ ఆవరణలో ఏర్పడిన గుంతల్లో పలువురు పడిన సంఘటనలున్నాయి.

పట్టించుకోని అధికారులు.

బస్టాండ్‌లో ఏర్పడిన గుంతల్లో వర్షపునీరు నిలిచి.. అక్కడకు వచ్చే వారిపై బురద పడుతోంది. గుంతలను పూడ్చివేయాలని ఆర్టీసీ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. వాహనాలు సైతం బురదలోంచి వెళ్తుండటంతో మొరాయిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

గుంతలు పూడ్చాలి



బస్టాండ్ మొత్తం గుంతలమయంగా ఉంది. వర్షం కురిస్తే గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది అవుతోంది. ఆర్టీసీ అధికారులు స్పందించి గుంతలు పూడ్చివేయాలి.

– కైలాస్, విఠోలితండా

వర్షం వస్తే తడవాల్సిందే



వర్షం కురిసినపుడు బస్టాండ్‌లో నిల్చుంటే తడుస్తున్నాం. సరిపడ కుర్చీల్లేక కొందరు కింద కూర్చొంటున్నారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూడాలి. బస్టాండ్‌ను పెద్దదిగా నిర్మిస్తే బాగుంటుంది.

– నాగేశ్, ముధోల్

మరమ్మతులు చేపడుతాం

ఇటీవల కురిసిన వర్షాలకు ముధోల్ బస్టాండ్ ఆవరణలో గుంతలు పడిన మాట వాస్తవమే. త్వరలో గుంతలకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూస్తాం. బస్టాండ్ చుట్టూ ప్రహరీ మంజూరైంది. త్వరలో నిర్మాణ పనులు చేపడుతాం.

– అమృత, భైంసా డిపో మేనేజర్

ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలి

- భైంసా ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్
- అనుచితంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక



ముధోల్‌లో మాట్లాడుతున్న ఏఎస్పీ కాంతిలాల్

ముధోల్: నిమజ్జనంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డీలాక్స్ ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మండపాల వద్ద, శోభాయాత్రలో అనుచితంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సై సాయికిరణ్, తహసీల్దార్ అతికొద్దీన్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్, సర్పంచ్ రాజేందర్, అనిల్, జంబుల రవి, పోతన్నయాదవ్, ఏజాజొద్దీన్, ఖాలీద్ పటేల్, రమేశ్, సంజీవ్, దశరథ్, ఈవో పవన్‌కుమార్ పాల్గొన్నారు.

తానూరు: గణేశ్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై సందీప్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తానూరు, కొలారు గ్రామాల్లో గణేశ్ ఉత్సవ కమిటీ, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ విఠల్, మాజీ సర్పంచ్ మాధవ్‌రావ్ పటేల్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: నిమజ్జనానికి ఉపయోగించే వాహనాల ధ్రువపత్రాల జిరాక్స్‌లను పోలీస్‌స్టేషన్‌లో అందించాలని ఎస్సై సాయికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బామ్నికే గ్రామంలో మాట్లాడారు. నిమజ్జనంలో ప్రమాదకర వస్తువులు, రసాయనాలతో కూడిన రంగులను ఉపయోగించొద్దని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల్లోపు నిమజ్జనం పూర్తి చేయాలని ఆదేశించారు. ఉప సర్పంచ్ వినోద్ తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎస్సై శ్రీకాంత్ సూచించారు. మండలంలోని కామోల్‌లో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు ఎంపీటీసీ నర్సారెడ్డి, అమేందర్‌రెడ్డి, యువజన సభ్యులు ఉన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

ఖానాపూర్: నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వాహకులు శాంతియుతంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ రాజేందర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు సురేశ్ అన్నారు. పట్టణంలోని వాసవిమాత ఆలయంలో మండపాల నిర్వాహకులతో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. శెట్టి శ్యాం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగాధర్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని శ్రీవిఠలేశ్వర మందిరంలో నిమజ్జనం ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. శోభాయాత్రలో ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామపెద్దలు వివరించారు.

అర్హులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

ఖానాపూర్: పోడు భూములు సాగు చేస్తున్న వారికి ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంచికంటి లక్ష్మణ్, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని కొలాంగూడలో పోడు హక్కు పత్రాలున్నా.. రైతులను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం అటవీశాఖ, తహసీల్దార్ కార్యాలయాల్లో వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, తుకారాం తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అర్హులనే ఎంపిక చేయాలి

లోకేశ్వరం: ఎస్సీ సంఘం సభ్యుల సమక్షంలోనే దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలని మండల కేంద్రానికి చెందిన దళిత మహిళలు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఆందోళన చేశారు. అనంతరం ఎంపీడీవో సోలమాన్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వ పథకం పొందిన వారికి దళితబంధు ఇవ్వొద్దని కోరారు. కార్యక్రమంలో రూప, జ్యోతి, జయశీల, కవిత, ఆనంద, లక్ష్మి, లలిత, కమల, కవిత, స్వరూప, సుశీల, చంద్రకళ ఉన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న మహిళలు

విద్యార్థులకు అవగాహన

నిర్మల్‌టౌన్: సమస్యలుంటే డయల్100, 1930, 1809కు సమాచారమివ్వాలని పట్టణ ఎస్సై సుమలత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యస్.ఆర్ డీజీ పాఠశాలలో విద్యార్థులకు షీ టీం సేవలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, మొబైల్ ఫోన్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎంపీడీవోకు వినతి

నర్సాపూర్(జి): గ్రామసభలు నిర్వహించి అర్హులనే గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేయాలని కోరుతూ మండలంలోని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎంపీడీవో వనజకు వినతి పత్రం అందించారు. నాకిడి నవీన్, నారాయణరెడ్డి, దయాకర్, నాకిడి లక్ష్మణ్, దేవేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి

ఖానాపూర్: పట్టణంలోని టవర్స్‌కాలనీలో ఉన్న అంబేద్కర్ సంఘం ప్లాట్‌కు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ సంఘ నాయకులు బుధవారం మున్సిపల్ చైర్మన్ రాజేందర్, కమిషనర్ మనోహర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. మేస సతీశ్, ములుగూరి నవీన్, రాచమల్ల అశోక్, నేత శ్యాం, పరిమి సురేశ్, కావలి సంతోష్, రాజ్‌కుమార్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఖానాపూర్: ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య గోవింద్‌నాయక్, లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన రెండు డీఏలతో పాటు పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు. డీఏ, పీఆర్సీ కమిషన్ ఏర్పాటుచేసి ఎన్నికల కంటే ముందే వేతనాలు పెంచాలని కోరారు. రాజశేఖర్, బాలాజీ, సుదర్శన్, రాజన్న, శ్రీనివాస్, క్రాంతి, బక్కన్న, ప్రేమ్‌సింగ్, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

కుభీర్: మండల కేంద్రంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ఎం.సోమును కుభీర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు ఉప్పు దత్తాత్రి, బెల్గాం మాజీ సర్పంచ్ తోకల మారుతి తదితరులున్నారు.

బాలలకు తిప్పలు









రేషన్‌కార్డుకు ఆధార్ అనుసంధానం నేపథ్యంలో కార్డులోని ప్రతి సభ్యుడూ విధిగా ఈకేవైసీ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గతంలో ఆధార్ నమోదు ప్రక్రియలో ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్‌లో ఫొటో మాత్రమే తీసుకొని వేలిముద్రలు తీసుకోలేదు. ఈకేవైసీ నమోదులో భాగంగా ప్రస్తుతం తమ పిల్లల వేలిముద్రలను నమోదు చేయించేందుకు జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆధార్ కేంద్రాల వద్ద తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారు. ఆ దృశ్యాలివీ. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సమన్వయంతో సాగితేనే అభివృద్ధి

- లక్ష్మణచాంద మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పద్మ



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

లక్ష్మణచాంద: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగితేనే మండల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ అడ్వాల పద్మ అన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే.. తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బుధవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన లక్ష్మణచాంద మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి విన్పించారు. మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండల రైతులు ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలని కోరారు. ఇటీవల మండలంలో ఐదుగురికి రైతుబీమా అందించినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ మండలంలో రేషన్ కార్డుల్లో నూతనంగా పేర్లు చేర్చుకునేందుకు, తొలగించుకునేందుకు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రాథమిక, పాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సరిగా కోడిగుడ్లు ఇవ్వడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ఎంఈఓ మధుసూదన్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంఈవో విచారణ జరిపి సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఇటీవల ఎంపికైన లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డిని ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ రాజేశ్వర్, వైస్‌ఎంపీపీ కల్పనరెడ్డి, ఎంపీఓ నసీరుద్దీన్, ఎంపీడీఓ శేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తీసుకెళ్లాలి



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సీడీపీవో శ్రీమతి



కొండుకూర్‌లో అవగాహన కల్పిస్తున్న రాధ

ముధోల్: అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో ఉన్నందున.. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తీసుకెళ్లాలని ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి అన్నారు. బుధవారం మండలంలోని రాంటెక్, మచ్కల్, తరోడా గ్రామాల్లో సూపర్‌వైజర్ల సాయంతో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వారి వెంట సూపర్‌వైజర్లు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనతపై అవగాహన

మామడ: రక్తహీనత బారిన పడకుండా తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అనిమియాసే నిర్మల్ ముక్త్ కార్యక్రమం నిర్వహించారు.

కడెం: సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, కోడిగుడ్లు, చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ అన్నారు. బుధవారం మండలంలోని కొండుకూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ సభ్యులు దేవేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ గోపాల్, ఏఎన్‌ఎం రాణి, అంగన్‌వాడీ టీచర్లు గంగామణి, పద్మ, ఆశా వర్కర్ దేవిక తదితరులు ఉన్నారు.

పార్వతీపుత్రుడికి ఘనంగా పూజలు



దిలావర్‌పూర్‌లో గణేశుడి మండపం వద్ద..



నిర్మల్‌లో గణేశ్ ఉత్సవ సమితి సభ్యుల పూజలు



తానూరు: భోసిలో గ్రామస్తుల పూజలు

దిలావర్‌పూర్: మండల కేంద్రంతోపాటు గుండంపల్లి, న్యూలోలం, సిర్గాపూర్ బన్సపల్లి తదితర గ్రామాల్లో గణేశుడి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహిస్తున్నారు. దిలావర్‌పూర్ బస్టాండ్ ప్రాంతంలోని కొత్త కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద భజనలు చేస్తున్నారు. నిర్వాహకులు, చంద్రప్రకాశ్, బోరిగాం నారాయణ, సత్యం, గంగయ్య, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో వేడుకలు..

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె పంచాయతీ పరిధిలోని నడింపల్లెకి చెందిన గల్ఫ్ కార్మికులు దుబాయ్‌లోని దేబల్‌అలీ ప్రాంతంలో ఉన్న కంకోడియా క్యాంపులో గణేశుడి నవరాత్రి ఉత్సవాలు జరుపుకొంటున్నారు. కార్యక్రమంలో మూడారపు పవన్, రమేశ్, తదితరులు ఉన్నారు.

కర్ర గణపతిని దర్శించుకున్న సమితి సభ్యులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో ఏర్పాటు చేసిన కర్ర గణపతి ప్రతిమను బుధవారం నిర్మల్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు దర్శించుకున్నారు. ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షుడు ముప్పిడి రవి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పతికే రాజేందర్, మురళి, సాదం ఆనంద్, శ్రీనివాస్, హరీశ్, అనిల్ పాల్గొన్నారు.

కర్ర వినాయకుడికి భక్తుల తాకిడి

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకునికి దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. ప్రత్యేక పూజలనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాల భక్తులు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చారు.

సంక్షిప్త వార్తలు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తానూరు: మండలంలోని ఎల్వి కాంప్లెక్స్ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను బుధవారం ఎల్వి జెడ్పీ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఎల్వి, బోరిగాం, జౌలా(బి) పాఠశాలల ఉపాధ్యాయులు సుధాకర్, విశ్వనాథ్ అప్పా, శివాజీలను సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భూమన్నయాదవ్, ఉపాధ్యాయులు మాధవ్‌రావ్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

భైంసా: ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న పలువురిని బాసరలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సన్మానించారు. బాసర జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన గోవిందరాజులు, గంగాకిషన్, మల్లారెడ్డి, అబ్దుల్ ఖదీర్, రుద్రారం శ్రీధర్, తెలంగాణ చరిత్రకారుడు బలగం రాంమోహన్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మమ్మాయి శ్రీనివాస్, ఇందిర, యోగిత, శ్రీధర్, లతీఫ్, రమేశ్, ఫాజిల్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఖానాపూర్: పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన కళాకారుడు, ఉపాధ్యాయుడు బైర అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బన్సీలాల్ రాథోడ్ పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అంబేద్కర్ సంఘం నాయకుడు నేతశ్యాంను పరామర్శించారు. మార రాజన్న, దామెర లక్ష్మీరాజం, రాజ్‌కుమార్, సతీశ్, సంజీవ్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

ఓలా గ్రామంలో..

కుంటాల: మండలంలోని ఓలా గ్రామానికి చెందిన సోఫియా బేగం ఇటీవల మృతి చెందారు. బుధవారం మంత్రి ఐకేఆర్ పీఏ నాలం శ్రీనివాస్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట హైమద్ పాషా, మదన్‌మోహన్, దేవిదాస్, మహేశ్, సయ్యద్ కలీం తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరణ

కుంటాల: మండలంలోని కుంటాల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా వాటోలి ముత్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. భోజన్న, గంగన్న, సురేందర్, జహీరుద్దీన్ పాల్గొన్నారు.

వివరాలు సేకరణ

నర్సాపూర్(జి): మండలంలోని బూర్గుపల్లి(జి) గ్రామంలో జాదవ్ సాయినాథ్ అనే రైతు ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఏఈవో గ్రామానికి వెళ్లి నామినీ అయిన మృతుడి తల్లి జాదవ్ దేవుకాబాయి ఆధార్, ఇతర వివరాలు సేకరించారు.